




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
5-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 207

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# రాములమ్మది

# ఏ దారి?

## కాంగ్రెస్ ఎమ్మెల్సీగా ఉండి సొంత పార్టీ ప్రభుత్వంపైనే విజయశాంతి విమర్శలు

- బీఆర్ఎస్ కు ఊతమిచ్చేలా వ్యాఖ్యలు
- పార్టీ కార్యక్రమాలకు ఎప్పుడూ దూరమే
- ఉద్యమకారులకు అవకాశాల పేరిట ఫైర్
- మంత్రి పదవిపై కన్నేశారన్న అభిప్రాయాలు

రాములమ్మ అలియాస్ విజయశాంతి.. అప్పుడప్పుడు మాత్రమే బాహ్య ప్రపంచంలోకి వచ్చే నాయకురాలు. ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం.. ఇంకా మాట్లాడితే పార్టీ మారాలనుకున్నప్పుడే బయటకు రావడం అలవాటైపోయిన నేత. పేరుకు కాంగ్రెస్ ఎమ్మెల్సీగా ఉన్నా.. పార్టీ కోసం ఆమె పనిచేసిందిగానీ, చేస్తున్నది గానీ ఏమీలేదు. కానీ, తన అవసరానికి మాత్రం పార్టీ అన్నీ చేసిపెట్టాలనే ధోరణితో విజయశాంతి ఉంటారనే ప్రచారం ఉంది. గతంలో బీఆర్ఎస్ లో ఉన్నప్పుడుగానీ, బీజేపీలోగానీ, ఇప్పుడు కాంగ్రెస్ లో కూడా ఆమె వైఖరి అలాగే ఉందని అంటుంటారు.

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** ఇదంతా ఒక ఎత్తయితే.. అధికార పార్టీ ఎమ్మెల్సీగా ఉండి.. శాసనమండలిలో సొంత పార్టీ ప్రభుత్వంపైనే ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల్లో కొత్త అనుమానాలకు విజయశాంతి అవకాశమిచ్చారు.

2లో





విజయసాయిరెడ్డి

# యూ టర్న్?!

## వైసీపీలోకి మాజీ ఎంపీ

- సజ్జల ప్లేస్ లోకి వస్తారని ప్రచారం
- కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తొలిసారిగా గళం వినిపించిన సాయిరెడ్డి
- జగన్ దృష్టిలో పడేందుకేనని ప్రచారం

2లో

# మైనార్టీలపై దాడిచేసిన వారితో దోస్తీనా!

## కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంపై రాహుల్ నిప్పులు



కొచ్చి: మణిపూర్, ఛత్తీస్‌గఢ్‌ల లో మైనార్టీలపై దారుణ దాడులకు తెగబడిన బీజేపీతో కేరళలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ సారథ్యంలోని ఎల్‌డీఎఫ్ కూటమి అంటకాగుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపణల నిప్పులు కురిపించారు. కేరళ శాసనసభ ఎన్నికల సందర్భంగా శనివారం అలప్పుజ, ఇడుక్కి, ఇర్నా కులం జిల్లాలోని కట్టప్పణ, ఫోర్ట్ కొచ్చి, కున్నథునాడ్‌ల లో ప్రచార ర్యాలీల్లో రాహుల్ పాల్గొని ప్రసంగించారు. "ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు కేరళ నర్సులపై దాడులు జరిగా యి.

# బాసర'కు రూ. 225 కోట్లు

- జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- శాస్త్రాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలి
- ప్రధాన ఆలయాల్లో టీటీడీ తరహా నిబంధనలు అమలు చేయాలి



హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో తిరుమల తిరుపతి దేవస్థానాల తరహాలో నియమ నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ఎలాంటి ప్రదర్శనలు లేకుండా కేవలం ఆధ్యాత్మికతకు పెద్ద పీట వేయాలని స్పష్టం చేశారు.

2లో

# అమెరికాకు చావు దెబ్బ!..

- అయినా ఆడంబర ప్రకటనలు ఆపని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- పశ్చిమాసియా యుద్ధంలో అగ్ర రాజ్యానికి భారీ ఆర్థిక నష్టం
- ఒకే రోజు రెండు విమానాలు, రెండు హెలికాప్టర్ల కూల్చివేత
- గత 20 ఏండ్ల కాలంలో ఆ దేశానికి ఇదే భారీ ఎదురు దెబ్బ

వాషింగ్టన్: ఎన్నో యుద్ధాలు చేసిన అనుభవం ఉన్న అగ్ర రాజ్యం అమెరికాకు ఇరాన్‌తో జరిగిన పశ్చిమాసియా యుద్ధంలో మాత్రం చావు దెబ్బ తగిలింది! ప్రాణ నష్టం పెద్దగా లేకపోయినప్పటికీ, ఆ దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అతి పెద్ద ఆర్థిక, ఆయు ధ నష్టం సంభవించింది. ఈ యుద్ధంలో ఆరేడు శక్తిమంతమైన విమానాలు, రాడార్లను కోల్పోయిన అమెరికాడ శుక్రవారం తాజాగా మరో రెండు యుద్ధ విమానాలను కోల్పోయింది. అలాగే ఆ దేశానికి చెందిన రెండు బ్లాక్‌హాక్



2లో

# చంద్రబాబు అమరావతి దోపిడీ ప్రతిపాదన..!

- గ్రోత్ ఇంజిన్‌గా మచిలీపట్నం పోర్టు నిర్మాణం చేపట్టాం
- దాని కొనసాగింపే మావిగన్ ప్రతిపాదన
- అప్పుల భారం లేని గ్రోత్ ఇంజిన్‌గా అభివృద్ధి
- చంద్రబాబు అవినీతి కోసం మంచి గ్రోత్ కారిడార్‌ను విస్మరిస్తున్నారు
- ఈ మూడు నగరాలు అభివృద్ధి చెందడం బాబుకు ఇష్టంలేదు
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డీనేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి: రాష్ట్ర రాజధాని విషయంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన మావిగన్ కాన్సెప్ట్ మంచి ప్రతిపాదన అని, సీఎం చంద్రబాబు చెప్పే అమరావతి దోచుకోనే ప్రతిపాదన అని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డీనేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆయన శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రూ.2 లక్షల కోట్ల అప్పుతో అమరావతి కట్టే బదులు, మావిగన్ పేరుతో ప్లాన్--బీ గురించి జగన్ చెబితే, నిస్సిగ్గుగా ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తాము మూడు ప్రాంతాల్ని అభివృద్ధి చేస్తామని చెబితే, దాన్ని మూడు ముక్కలాట అంటూ రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్ని అవమానిస్తున్నారని తెలిపారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..



2లో



# రళలో ఎల్‌డీఎఫ్ ఇక ఇంటికే..

- వామపక్ష ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది
- ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల మధ్య రహస్య స్నేహం
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజం

2లో

# అంతా మీకేనా?..

## ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటి?!

- సొంత ప్రభుత్వం పై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫైర్
- సీఎం, మంత్రుల నియోజకవర్గాలకే నిధులా..
- ఇలా అయితే పదవుల్లో ఉండి ఏం లాభం అంటూ ఆగ్రహం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసహనంతో రగిలిపోతున్నారు. మంత్రివర్గంలో స్థానం ఆశించి ఆయన భంగపడిన సంగతి తెలిసింది. అందుకే వరుసగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వస్తున్నారు. ఈరోజు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి.



**హైదరాబాద్, ప్రభాత సూర్య** :ఎమ్మెల్యేలపై కొనసాగుతున్న వివక్షపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లుల కోసం మంత్రులను, ముఖ్యమంత్రిని అడుక్కోవాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి ఏర్పడిందని

2లో

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక


# అంతా మీకేనా?..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని గులాబీ పార్టీ భావిస్తోంది. సరిగ్గా అటువంటి సమయంలోనే సొంత ప్రభుత్వం పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు రాజగోపాల్ రెడ్డి. అయితే ఇప్పుడు ఎమ్మెల్యేల ప్రస్తావన తీసుకొస్తూ సరికొత్తగా నిలదీసే ప్రయత్నం చేయడం విశేషం.

**ఆ పాయింట్ తో నిలదీత**

సాధారణంగా ముఖ్యమంత్రితో పాటు మంత్రుల నియోజకవర్గాలకు నిధుల కేటాయింపు అధికంగా ఉంటుంది. వారితో పోల్చుకుంటే సాధారణ ఎమ్మెల్యేలకు నిధులు తక్కువ చేస్తూ ఇస్తుంటారు. ఇప్పుడు ఇదే పాయింట్ను పట్టుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విరుచుకుపడ్డారు ప్రభుత్వంపై.. నిధులన్నీ ముఖ్యమంత్రి, మంత్రుల నియోజకవర్గాలకు కేటాయిస్తే.. మిగతా ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై తీవ్ర వివక్ష చూపుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి పనులన్నీ ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల నియోజకవర్గాలకు.. సీఎం రేవంత్ రెడ్డి



సొంత నియోజకవర్గం కొడంగల్ కు కేటాయిస్తున్నారని.. అటువంటప్పుడు మిగిలిన నియోజకవర్గాల పరిస్థితి ఏంటని నిలదీసినంత పని చేశారు రాజగోపాల్ రెడ్డి. ఒక శాసనసభ సభ్యుడిగా తన ప్రాంత ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉండదా అంటూ ప్రశ్నించారు.

**ఉత్తమ్ కుమార్ పై ఆగ్రహం**

మరోవైపు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై కూడా విరుచుకుపడ్డారు రాజగోపాల్ రెడ్డి. హుజూర్ నగర్ లో మంత్రి ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తున్నారని.. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక లిఫ్ట్ పెడుతున్నారని.. కానీ తమ నియోజకవర్గానికి ఒక లిఫ్టు లేదని.. కాలువ లేదని.. చెరువు లేదని.. ఇలా అయితే మునుగోడు ప్రజలు ఏం కావాలని ప్రశ్నించారు. తనను ఎన్నుకున్న ప్రజలకు ఏం చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ప్రభుత్వం ఉండి కూడా ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు రాజగోపాల్ రెడ్డి. అటువంటప్పుడు ఈ పదవిలో ఉండి ఏం లాభం అని ప్రశ్నించారు. అయితే కేవలం మంత్రి పదవి పై ఉన్న సంకేతంతోనే రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సొంత పార్టీపై సీనియర్ ఎమ్మెల్యే ఎలా తిరుగుబాటు చేసినంత పని చేశారు. చూడాలి దీనిపై ఏం జరుగుతుందో..

# రాములమ్మది ఏ దారి?

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ తరపున అనేక హామీలు ఇచ్చామని, వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విజయశాంతి ఆరోపించారు. ఉద్యమంలో పాలు పంచుకున్న వారికి న్యాయం చేయాలని.. లేక పోతే.. కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర హీనంగా మిగిలిపోతుందని ఆమె సంచ లన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. 25 వేల రూపాయల పింఛను, ఉద్యోగాలు, భూములు ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై వేసిన కమిటీ కాలయాపన కమిటీగా ఉందన్నారు. ఇలా.. ఉద్యమ కారుల తరపున మండలిలో పలు వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంపై( బీ ఆర్ ఎస్)పైనా విమర్శలు చేసినా.. అవి సునిశితంగా, సున్నితంగా ఉన్నాయన్న వాదన వినిపించింది. దీంతో విజయశాంతి వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీలో గుసగుస మొదలైంది. ఆమె లేవనెత్తిన అంశాలపై ఎవరూ విభేదించకపోయినా.. ఆమె తీరును మాత్రం కొందరు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా.. బీఆర్ఎస్ వంటి ప్రత్యర్థి పార్టీలకు ఊతమిచ్చేలా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని ఓ మంత్రి ఆఫ్ ది రికార్డుగా అన్నారు. ఇదే మాట మరికొందరు కూడా చెబుతున్నారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు.. విజయశాం తి ప్రకటనలకే పరిమితం అయ్యారని అప్పట్లో ఎందుకు ప్రశ్నించలేదని వ్యాఖ్యానించడం గమనార్హం. అంతేకాదు.. ఇప్పుడు సొంత పార్టీ ప్రభుత్వం ఎన్నో అమలు చేస్తోందని.. కానీ, విజయశాంతికి అవేవీ కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం పింఛన్లు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. కానీ.. విజయశాంతి ప్రత్యేక ఎజెండా పెట్టుకుని మాట్లాడారని.. ఒక వర్గాన్ని రెచ్చగొట్టే ధోరణి కనిపించిందని మెజారిటీ నాయకులు వ్యాఖ్యానించారు. కానీ, ఆమె కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నప్పటికీ ప్రత్యేక శైలిని అవలంభిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రస్థాయి నాయకుల కంటే కూడా ఆమె జాతీయ స్థాయి నాయకులతోనే ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారు. అంతేకాదు.. రాష్ట్ర ప్రభుత్వ పనిలోనూ ఆమె భాగస్వామ్యం తక్కువగానే ఉంది. కొన్ని కొన్నిసందర్భాల్లో అసలు లేనే లేదన్న వాదన కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే గత రెండు రోజులుగా విజయశాంతి వ్యవహారంపై పార్టీలో చర్చసాగుతోంది.

# రళలో ఎల్‌డీఎఫ్ ఇక ఇంటికే..

(మొదటి పేజీ తరువాయి)

తిరువల్ల/తిరువనంతపురం: కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి కౌంట్‌డౌన్ మొదలైందని తేల్చిచెప్పారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తంచేశారు. శనివారం కేరళ రాష్ట్రం పథనంతిట్ట జిల్లాలోని తిరువల్లలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. రాష్ట్రంలో వామపక్షాల పాలనకు వీడ్కోలు చెప్పాల్సిన సమయం వచ్చేసిందన్నారు. ఎల్‌డీఎఫ్‌ను ఓడించడమే ధ్యేయంగా బీజేపీ కార్యకర్తలు శ్రమిస్తున్నారని చెప్పారు. ఈశాన్యంలోని ఏడు రాష్ట్రాలకు గాను ఆరు రాష్ట్రాలతోపాటు గోవాలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అద్భుతంగా అభివృద్ధి చేశామని తెలిపారు. అదే తరహాలో కేరళలోనూ అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రకటించారు.

కేరళలో ప్రగతికి ఎన్నెన్నో అవకాశాలు ఉన్నప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకంజలోనే ఉండిపోయిందని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాలు కేరళను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ ఒక్కసారి కూడా అధికారంలోకి రాకపోయినప్పటికీ ఇక్కడి అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం అందిస్తూనే ఉన్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన నిధుల కంటే ఐదు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ విధానాలతో ప్రధానంగా మహిళలే అత్యధికంగా లబ్ధి పొందారని వెల్లడించారు. కేరళలో ప్రగతికి అవినీతి, మతతత్వం అతిపెద్ద అవరోధాలుగా మారాయన్నారు. అవి తొలగిపోవాలంటే ఎల్‌డీఎఫ్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# అమెరికాకు చావు దెబ్బ!..

(మొదటి పేజీ తరువాయి)

హెలికాప్టర్లను ఇరాన్ కూల్చివేసింది. అమెరికా విమాన వాహక నౌకకు కూడా నష్టం కలిగించింది. మొత్తం మీద అమెరికాకు రూ.వేల కోట్ల నష్టం ఏర్పడింది. అసలు ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా చేసిన వ్యూహరచన పూర్తిగా విఫలమైందని యుద్ధ నిపుణులు అంటున్నారు. ఎప్పుడూ ఇరాన్ పాలనను మార్చుదామనే అమెరికా లక్ష్యంగా పెట్టుకుంది తప్ప, హొర్ముజ్ జల సంధిని ఇరాన్ ఆధీనంలోకి తీసుకొంటుందని, గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేస్తుందని యూఎస్ అస్సలు ఊహించలేదని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇజ్రాయెల్ ఒత్తిడితో యుద్ధంలోకి ఆదరా బాదరాగా అడుగుపెట్టిన అమెరికాకు ఇప్పుడు యుద్ధం నుంచి బయటపడే 'ఎగ్జిట్ ప్లాన్' లేక ఎంగిలిలో పడ్డ ఈగలా గిలగిలా కొట్టుకుంటున్నది.అయినప్పటికీ ఆడంబర ప్రకటనలు చేస్తూ తన బెదిరింపులతో శత్రు దేశానికి లొంగదీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. 'ఇరాన్‌ను అమెరికా ఓడించి పూర్తిగా నాశనం చేసింది. పనిని పూర్తి చేయబోతున్నాం. ఈ పనిని మేం అత్యంత వేగంగా ముగించబోతున్నాం' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన రెండు రోజులకే అగ్రరాజ్యానికి భారీ దెబ్బ తగలడం విశేషం. తమ విమానం కూల్చివేత, సెర్చ్ ఆపరేషన్ గురించి చర్చించడానికి వ్యాఖ్యానించడానికి అమెరికా అధ్యక్షుడు తిరస్కరించారు. ఎన్‌బీసీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జరిగిన ఘటనలు ఇరాన్‌తో చర్చలకు ఆటంకం కావని అంటూ 'ఇది యుద్ధం' అని వ్యాఖ్యానించారు. మరోవైపు యూఎస్‌కు చెందిన ఏ-10 విమానాన్ని పర్షియన్ గల్ఫ్‌లో తమ రక్షణ దళాలు కూల్చివేశాయని ఇరాన్ ప్రకటించింది. అయితే ఈ విమానం కూలిపోయిందా, లేక కూల్చివేశారా అన్న విషయంపై స్పష్టత లేదని పేరు తెలపడానికి ఇష్టపడని ఒక యూఎస్ అధికారి పేర్కొన్నారు.

అలాగే అది ఎక్కడ కూలింది, అందులోని సిబ్బంది పరిస్థితిపై కూడా సమాచారం లేదని అన్నారు. కాగా, ఒక వైపు ఇరాన్ నావిక, వైమానిక దళాలను పూర్తిగా ధ్వంసం చేసామంటూ అగ్రరాజ్యం ప్రకటిస్తుండగా శుక్రవారం ఇరాన్ అటు అమెరికా విమానాలపై ఇటు గల్ఫ్‌లోని చమురు శుద్ధి క్షేత్రంపై దాడులు చేయడమే కాక, ఇజ్రాయెల్‌లోని మొస్సాద్ హెడ్ క్వార్టర్స్‌ను ధ్వం సం చేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తున్నది.

**తక్కువ ఎత్తులో ఎగరడమే పెద్ద దెబ్బ**

అమెరికాకు చెందిన యుద్ధ విమానాలను శత్రు దేశం కూల్చివేయడం గత 20 ఏండ్ల కాలంలో ఇదే తొలిసారి. ఒక పక్క ఇరాన్‌ను పూర్తిగా నాశనం చేశామంటూ ట్రంప్ ప్రకటించిన తర్వాత ఇది చోటుచేసుకోవడం గమనార్హం. ఆఖరిసారిగా అమెరికాకు చెందిన యుద్ధ విమానాన్ని ఇరాక్ 2003లో కూల్చివేసింది. రిటైర్డ్ ఎయిర్‌ఫోర్స్ బ్రిగేడియర్ జనరల్ హూస్టన్ హూస్టన్ కాంట్‌వెల్ తెలిపిన ప్రకారం ఇటీవలి దశాబ్దాల్లో ఇలాంటి సంఘటనలు అరుదుగా జరగడానికి ప్రధాన కారణం అమెరికా దళాలు ఎక్కువగా అధునాతన విమాన నిరోధక వ్యవస్థలు లేని ప్రత్యర్థులతో పోరాడటమేనని తెలిపారు. ఇప్పటివరకు ఇది జరగకపోవడం ఒక అద్భుతమేనని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా విమానాలు అతి తక్కువ ఎత్తులో ఎగరడం ఇరాన్‌కు వరంగా మారిందని ఇరాన్ ప్రోగ్రామ్ సీనియర్ డైరెక్టర్ బెహ్నామ్ బెన్ తలేబ్లు అన్నారు.13 వేల దాడులు చేసినా ఫలితం అంతంతే!ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు అమెరికా దళాలు 13,000 దాడులు నిర్వహించగా, 12,300కు పైగా లక్ష్యాలపై గురిపెట్టినట్టు యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఒక పక్క యూఎస్-ఇజ్రాయెల్ వైమానిక దళాల నుంచి బాంబు దాడులు ఎదుర్కొంటున్నా, ఇరాన్ మాత్రం ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలు లక్ష్యంగా దాడులు చేసి ప్రాంతీయ అస్థిరతను సృష్టించింది.

# మైనార్టీలపై దాడిచేసిన వారితో దోస్తీనా!

(మొదటి పేజీ తరువాయి)

మణిపూర్‌లో చర్చిలను తగలబెట్టారు. ఇలాంటి హే యదాడులకు పాల్పడుతు న్న (బీజేపీ) వాళ్లతో సీఎం విజయన్ చెలిమి చేస్తున్నారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కు లపై దాడిచేసే వాళ్లతో సీఎం రహస్య పొత్తు పెట్టుకున్నా రు. వామపక్ష సిద్ధాంతాలు ఒంటబట్టించుకుని కూడా సీఎం ఎలా ఇలాంటి వాళ్లతో జతకడతారు? ఆయన కు కనీసం సిగ్గు అన్పించట్లేదా? దీనికి సీఎం రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే. తన కుమార్తె (వీణ)ను ఒక కేసు నుంచి కాపాడేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారు. కేంద్ర దర్యాప్తునకు, ప్రధాని మోదీకి సీఎం భయపడుతున్నారు" అని అన్నారు. కేరళలో వెలుగుచూసిన కొచ్చి మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్), ఎక్సోలాజిక్ సొల్యూషన్స్‌లో ఆర్థిక అవకతవకలు జరిగాయని వీణపై కేసు నమోదవడం తెల్సిందే. "మన వామ పక్ష నేత(సీఎం) తన కుమార్తెను కాపాడుకునేందుకు మతవాద(బీజేపీ) పార్టీ పంచనచేరారు. తన పిల్లల కోసం సీఎం ప్రజలను గాలికొదిలేశారు. మతవాద పార్టీ ఎలా ఆడిస్తే సీఎం అలా ఆడుతు న్నారు' అని రాహుల్ అన్నారు. "ఎల్‌డీఎఫ్‌ను అదృశ్య శక్తి నడిపిస్తోంది. ఆ అదృశ్య శక్తి ఒక మత శక్తి. అది భారతరాజ్యాంగాన్ని యథాతథంగా ఒప్పుకోదు. విడగొట్టడం, విద్వేషం రెచ్చగొట్టడం దాని ఏకైక లక్ష్యం. కేరళలో ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్, సీపీఐ(ఎం) బంధాన్ని స్పష్టంగా చూడొచ్చు" అని అన్నా రు. "అమెరికా అధ్యక్షుడి అనుమతి లేకుండా మోదీ సర్కార్ ఏ దేశం నుంచీ చము రు కొనలేని దుస్థితి దాపురించింది. ఏ దేశం నుంచి మనం చమురు, గ్యాస్ కొనాలో ట్రంపే నిర్ణయిస్తున్నారు" అని రాహుల్ ఆరోపించారు. "కేరళలో రైతులకు ఎల్‌డీఎఫ్ సర్కార్ నుంచి తోడ్పాటు కరువైంది. తేయాకు, రబ్బర్, యాలకుల సాగు తగ్గిపోయింది. రైతులు రుణాల ఊబిలో చిక్కుకుంటున్నారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతోంది. ఇడుక్కిలో వైద్యసంరక్షణ వ్యవస్థ నాశనమైంది. అందుకే అత్యవసర వైద్యం కోసం జనం కొట్టాయంకు వెళ్తున్నారు. ఇక్కడ ప్రతి ముగ్గురిలో ఒకరికి ఉద్యోగం లేదు. మేం అధికారంలోకి వస్తే యూడీఎఫ్ కూటమి హామీలను నెరవేరుస్తుంది" అని రాహుల్ భరోసా ఇచ్చారు.

# విజయసాయిరెడ్డి యూ టర్న్?!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారా? ఆయన యూటర్న్ తీసుకున్నారా? జగన్మోహన్ రెడ్డి సైతం మెత్తబడ్డారా? గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. త్వరలో విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని తెగ ప్రచారం నడుస్తోంది.

**లి వైసీపీలో కీలక నేతగా..:** రాజకీయాల్లో ఎవరి అవసరం ఎప్పుడు వస్తుందో చెప్పలేం. ఎవరు శత్రువులో.. ఎవరు మిత్రులో చెప్పలేం కూడా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విజయసాయిరెడ్డి విడదీయరాని బంధం. ఆ పార్టీ కర్త,కర్మ,క్రియ అన్నట్టు ఉండేవారు విజయసాయిరెడ్డి. అటువంటి వ్యక్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడుతారని ఎవరు ఊహించలేదు. ఆ పార్టీని వదులుకుంటారని అస్సలు అంచనా వేయలేరు. అటువంటి విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత జగన్ చుట్టూ ఉన్న కోటరి పేరు చెప్పి బయటకు వెళ్లిపోయారు. వ్యవసాయం చేసుకుంటానని చెప్పారు కానీ.. రాజకీయ ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ఏడాది తిరగక ముందే రాజకీయం చేయాలని ఉంది అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే ఆయనను చేర్చుకునేందుకు ఏ పార్టీ ముందుకు రాలేదు. ప్రస్తుతం పొలిటికల్ జంక్షన్ లో నిలబడ్డారు విజయసాయిరెడ్డి. త్వరలో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని ప్రచారం మొదలైంది.

**పార్టీకి దూరంగా సజ్జల..:** గత కొద్ది రోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిణామాలను చూస్తే సజ్జల రామకృష్ణారెడ్డి పెద్దగా కనిపించలేదు. పార్టీ కార్యకలాపాలకు ఆయన దూరంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే జగన్మోహన్ రెడ్డి దూరం పెట్టారా? లేకుంటే ఆయనే దూరం జరిగారా? అన్నది తెలియడం లేదు. అయితే ఇటీవల సజ్జల రామకృష్ణారెడ్డి ఇచ్చిన సూచనలు పెద్దగా వర్కౌట్ కావడం లేదు. ఆయన ఇస్తున్న కంటెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్ మోహన్ రెడ్డిని ఇరకాటంలో పెడుతోంది. ఆపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు సైతం సజ్జల రామకృష్ణారెడ్డి పై వరుస ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కోసం కష్టపడిన విజయసాయిరెడ్డిని తెచ్చుకోవడమే మేలని జగన్ సన్నిహితులు సలహా ఇచ్చారట. అందుకే ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా కనిపించడం లేదట.

**ఏకైక ఆప్షన్ గా..:** విజయసాయి రెడ్డికి ఇప్పుడు ఏకైక ఆప్షన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ఆయన బిజెపిలో చేరాలనుకున్నారు. కానీ కూటమి నుంచి బలమైన అభ్యంతరాలు రావడంతో బిజెపి హై కమాండ్ వెనక్కి తగ్గింది. దాదాపు బిజెపిలో దారులన్నీ మూసుకుపోయాయి విజయసాయిరెడ్డికి. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పడేందుకు విజయసాయిరెడ్డి సరికొత్త ఆలోచన చేశారు. అమరావతికి చట్టబద్ధత వేళ వైసీపీ ఇరకాటంలో పడింది. ఈ తరుణంలో విజయసాయిరెడ్డి అమరావతి రైతులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. తొలిసారిగా నేరుగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విమర్శలు చేశారు. దీంతో విజయసాయిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని స్పష్టమవుతోంది. సజ్జల రామకృష్ణారెడ్డి ప్లేస్ ను భర్తీ చేస్తారని కూడా పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో???

# బాసర'కు రూ. 225 కోట్లు

రూ. 225 కోట్లతో బాసర దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధికి సంబంధించి శనివారం ఆయన తన నివాసంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎస్ రామకృష్ణారావు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు తెలియజేశారు. మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించిన సీఎం పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ.. బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలను నాటాలని సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని, పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది ఉండి భక్తులకు సేవలు అందించేందుకు అనువుగా దానిని నిర్మించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కాగా, ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణానికి బయటే నిలిచిపోవాలని, ఆలయ ప్రాంగణంలోకి కేవలం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని సీఎం చెప్పారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్త పడాలని సీఎం చెప్పారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడితే ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అమరావతి దోపిడీ ప్రతిపాదన..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలపై భారం లేని గ్రోత్ ఇంజిన్ కావాలని జగన్ చెప్పారురాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం మీద ఆర్థిక భారం ఉండకూడదన్నది వైఎస్ జగన్ ఉద్దేశం. ప్రజలపై భారం లేని గ్రోత్ ఇంజిన్ కావాలని చెప్పారు. జగన్ ఇప్పుడు చెప్పిన ప్లాన్ బీ కూడా కొత్తదేమీ కాదు. కొన్ని నెలలుగా చెబుతూనే ఉన్నారు. అయితే పెద్దగా చర్చలోకి రాలేదు. ఆ ఉద్దేశంతోనే ఈ కారిడార్‌కు మావిగన్ అని పేరు పెట్టారనుకుంటున్నా. ఇలాంటి పేర్లు దేశంలో అనేక గ్రోత్ కారిడార్లకు ఉన్నాయి. నోయిడా అసలు పేరు.. 'న్యూ ఒఖలా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ'. పేర్లు ముఖ్యం కాదు. వాటి వెనక ఉద్దేశాలు చూడాలి. జగన్ రాయలసీమలో రాజధాని పెట్టమన్నాడా? మచిలీపట్నం -- విజయవాడ -- గుంటూరులో పెట్టమంటే చంద్రబాబుకు మంట ఎందుకు? మచిలీపట్నాన్ని గ్రోత్ ఇంజిన్‌గా అభివృద్ధి చేసేందుకు జగన్ పోర్టు నిర్మాణం చేపట్టారు.మావిగన్ ప్లాన్ కూడా దానికి కొనసాగింపే. ఒక మంచి గ్రోత్ కారిడర్‌ను చంద్రబాబు తన అవినీతి కోసం విస్మరిస్తున్నారు. ఈ మూడు నగరాలు కలవడం బాబుకు ఇష్టం లేదు. గతంలో పశ్చిమ బైపాస్‌ను అడ్డుకున్నాడు. తూర్పు బైపాస్ రాకుండా అడ్డుకుంటున్నాడు. మా ప్రభుత్వం వచ్చాక ఈ మూడు సిటీలు బాగా అభివృద్ధి చెందాయి. ఇక్కడ రాజధాని పెడితే చాలా తక్కువ ఖర్చుతో మరింత అభివృద్ధి చెందుతుంది. అప్పుల భారం ఉండదు. జగన్ చేసిన ఈ ఆచరణాత్మక ప్రతిపాదనపై ఈ మూడు నగరాలు సహా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, మేధావులు చర్చిస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం -

## మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్



**మర్రిగూడ ఏప్రిల్ 4 ప్రభాకర్ సూర్య:** మర్రిగూడ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో గౌరవ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేటు ఆసుపత్రి లో చికిత్స పొంది న వారికీ మంజూరు అయినటువంటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు 30,13,000/- రూపాయలు మంజూరు చేయడం జరిగింది.... ఈ చెక్కులను గౌరవ మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులురామదాసు శ్రీనివాస్ మరియు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేకల జగన్ మోహన్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులందరితో కలిసి పంపిణి చేయడం జరుగుతుంది.... కావున ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మార్కెట్ చైర్మన్ లు,మాజీ వైస్ చైర్మన్ లు, మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపిటిసి లు,మార్కెట్ చైర్మన్ లు,మార్కెట్ వైస్ చైర్మన్ లు, మార్కెట్ డైరెక్టర్ లు,అన్ని గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్, మరియు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ మరియు మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు ....





# రన్ ఫర్ జీసస్ ఒక పరుగు మాత్రమే కాదు ఇది ఐక్యతకు నిదర్శనం

**మిర్యాలగూడ ఏప్రిల్ 4:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ మిర్యాలగూడ పట్టణం, వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో శనివారం ఉదయం నిర్వహించారు. స్థానిక హనుమాన్ పేట్ ఫ్లై ఓవర్ నుండి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ జెండా ఊపి రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, త్యాగనిరతి మనందరికీ ఆదర్శమన్నారు. ఆయన బోధనలు కేవలం ఒక మతానికి పరిమితం కావు అవి మానవజాతి అంతటికీ మార్గదర్శకాలన్నారు. సమాజంలో శాంతిని నెలకొల్పడం, పేదలకు సహాయం చేయడం, పొరుగువారిని ప్రేమించడం అనేవి క్రీస్తు మార్గంలో ముఖ్యమైన అంశాలన్నారు. నిర్వహిస్తున్న రన్ ఫర్ జీసస్ కేవలం ఒక పరుగు మాత్రమే కాదు, ఇది ఐక్యతకు నిదర్శనమన్నారు.యువత శారీరక దృఢత్వం తో పాటు ఆధ్యాత్మికంగా కూడా బలపడాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. క్రైస్తవ మిషనరీలు విద్య, వైద్య రంగాల్లో సమాజానికి చేస్తున్న సేవలు వెలకట్టలేనివ న్నారు.నియోజకవర్గంలో అన్ని మతాల వారు సోదరభావంతో మెలగాలని, ప్రభుత్వం తరపున క్రైస్తవ సోదరులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇస్తున్నానన్నారు. కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ చైర్మన్ చిలుకూరు బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కౌన్సిలర్లు కోడిరెక్క భవాని ఇంద్రకుమార్, ఎర్రమళ్ళ దినేష్ కుమార్, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముండ్లగిరి కాంతయ్య, చిలుక విద్యాసాగర్, కోశాధికారి పెయ్యల స్వామిప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీరాముల సుకుమార్, పుట్టల ఎలీషా రోశయ్య, సంయుక్త కార్యదర్శి కాశిమల్ల లక్ చార్లెస్ బెంజిమన్, చెట్టుపల్లి హింద్రి మోసెస్, కార్యనిర్వాహక కార్యదర్శి కడియం ఇజ్రాయిల్, విక్టర్, పి.ఏడ్విన్, కె.మట్టపల్లి, కె. శౌరి, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## అలరించిన వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఎస్ వి జి కళావర్షిణి డాన్స్ ఇన్స్టిట్యూట్ నాట్య గురువు శ్రీమతి సంధ్య రాణి కోసూరు శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. పుష్పాంజలి, అలరిపు, గణేశా కౌతం, శారద శ్యామా శ్యామలే, దశావతారం, అష్ట లక్ష్మి, శ్యామలే మీనాక్షి, నటేశ కౌతం, సతులారా చూడరు, కృష్ణ తిల్లాన, బృందావన తిల్లాన అంశాలను కళాకారులూ పావని, జ్యోతి స్వరూప్, హవీష్, కళ్యాణి, శిరీష, కౌటిల్య, నిర్విఙ్ఞా, అనిష్క, చారిత్రిక, హంసిక, జోషిత, పర్ణిక, శ్రీహంసిని , తరుణీ, కార్తీక, ఆద్య, ప్రణవి, రుత్విక, శ్రీనిక, ఖుషి, ఇషితా, రోజా, లిఖిత, అద్వైత, అభిజ్ఞ, మనస్విని, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువర్యులు ప్రొఫెసర్ శ్రీ రుద్రవరం సుధాకర్ గారు మరియు డాక్టర్ రత్నశ్రీ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం....





**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేటలో శనివారం వాటర్ వర్క్స్ అధికారులు, స్థానికులతో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలు, కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, ఉన్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిలిచిపోకుండా కాల్వల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనుల నాణ్యతలో రాజీ పడకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని కోరారు. అధికారుల సమన్వయంతో బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీఎం హరి శంకర్, డీజీఎం నరేందర్, నాయుడు, షాలీం, సూపర్వైజర్లు, బస్తీ వాసులు హరి, ఈశ్వర్, రాజు ముదిరాజ్, శ్రీను, యాదయ్య, కృష్ణ, అశోక్, నాగేష్, లక్ష్మణ్, సూర్య కిరణ్,తదితరులు పాల్గొన్నారు.



## దండు మల్కాపురంలో శ్రీ రామలింగేశ్వర ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన




**చౌటుప్పల్,ఏప్రిల్ 4, ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం,జాతర సందర్భంగా శనివారం వేద పండితుల మంత్రోచ్చారణలతో ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్న కన్నుల పండుగగా నిర్వహించారు . ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తులు కనులారా వీక్షించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ధ్వజస్థంభ దాతగా ముందుకు వచ్చిన నెల్లికంటి హరిప్రసాద్ కి అలాగే అన్నదాన కార్యక్రమం దాతగా సహకరించిన మాజీ జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల నాలుగో తేదీ శనివారం నుండి 7 వ తేదీ మంగళవారం రోజు వరకు జరిగే కల్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాలను ఆగంరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు,అందరూ పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయగలరని కోరారు.ఈ వెడుకలో శ్రీ రామలింగేశ్వర దేవాలయం ధర్మకర్తలు దౌడి లింగస్వామి, సిల్వెరు శంకర్,జెర్రిపోతుల అకిల మహేందర్, ఎల్లంకి లింగచారి,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిల్లర్ల సిండికేట్ తో రైతులకు తక్కువ ధరలు

### ఏపీ ధాన్యం రాకుండా సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలి

### ఐకెపి కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**మిర్యాలగూడ ఏప్రిల్ 4:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని పలు రైస్ మిల్లులను ఎఎంసి మాజి చైర్మన్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి ధాన్యం ప్రారంభంలో క్వింటాలకు 2,750 ధరలు ఇచ్చిన వ్యాపారులు మూడు రోజులుగా సిండికేట్ గా ఏర్పడి రూ.2,400 మాత్రమే ఇస్తున్నారన్నారు. ఎపి నుంచి పెద్ద మొత్తంలో ధాన్యం ఇక్కడ మిల్లులకు వస్తున్నందున ప్రభుత్వం సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేసి నియంత్రించాలన్నారు. కెఎన్ఎం, మహేంద్ర చింటూ రకాలను కొందరు మిల్లర్లు మాత్రమే కొనుగోలు చేస్తూ క్వింటాల్కు రూ.2,100 మాత్రమే ధర చెల్లిస్తున్నారని రైతులను దోపిడీ చేస్తున్నారని అన్నారు. గత ఏడాది యాసంగి బోనస్ ఇంతవరకు రైతులకు చెల్లించలేదని ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి కేంద్రాల వెంటనే తెరిచి ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులకు బోనస్ ఇవ్వాలన్నారు. రైతులు వారం రోజులుగా ఆందోళన చెందుతున్న ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు మిల్లు వద్దకు కనీసం వెళ్లకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే రెవిన్యూ పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులతో బృందాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చూడాలన్నారు. పెట్టుబడి బాగా పెరిగిందని కనీసం క్వింటాలుకు రూ.3,000 గిట్టుబాటు ధర అందించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మట్టపల్లి సైదయ్య, సర్పంచులు పీసీకె.ప్రసాద్, సాగర్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రైతులు మధుసూదన్, నాగేశ్వరరావు, వెంకన్నలు పాల్గొన్నారు





## వరద గండానికి చెక్ పెట్టేలా చర్యలు

### నిజాంపేట్ సర్కిల్‌లో హైడ్రా అధికారుల తనిఖీ

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 04 (ప్రభాత సూర్య):** నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ పరిధిలోని ఎన్నారై కాలనీ, చందు లేఅవుట్, సాయికృష్ణ కాలనీ ప్రాంతాల్లో నెలకొన్న వరద ముంపు సమస్యను స్థానిక ప్రజల సహకారంతో పరిష్కరిస్తామని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. శనివారం హైడ్రా, ఆర్ అండ్ బి నిజాంపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంయుక్తంగా ముంపు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. మియాపూర్ - గండిమైసమ్మ 100 ఫీట్ల రోడ్డు నుండి వచ్చే వరద నీరు ఈ ప్రాంతంలోని కాలనీ డ్రైనేజీ లో కలవడం వల్ల కాలనీలు జలమయమవుతున్నాయని స్థానిక కాలనీ వాసులు తుమ్మేటి శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్, బోట్ల తిరుపతి గతంలో హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అధికారులు శనివారం నాలాల పరిస్థితిని, నీటి ప్రవాహ గతిని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ.. "ముంపు సమస్య తీవ్రతను గుర్తించాం. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వరద నీటిని మళ్లించే అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. స్థానిక ప్రజల సహకారంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు తుమ్మేటి శరత్ రెడ్డి, ధార్కోల్ శ్రీనివాసరావు, విజయ్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు శ్రవణ్, వెంకట్, సిబ్బంది మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అక్షర అమృత చలివేంద్రం ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి నవీన్

### బద్దం వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా చౌడి గల్లీ చలివేంద్రం




**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 04(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో చౌడి గల్లి ఆధ్వర్యంలో కీ.శే బద్దం వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థకంగా అక్షర అమృత చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి నవీన్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎండ తీవ్రతకు వృద్ధులు ప్రజలు దాహానికి ఇబ్బంది పడకుండా ఇలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ చలివేంద్రంలో దాహార్తిని తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఆమృత చలివేంద్రం చౌడి గల్లీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పిరికిపంద చర్య..

### సీఎం రేవంత్ రెడ్డి పై శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడి పై శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిరికిపందల్లా దాడి చేసారని, తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ, రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పూర్తిగా గూండాల రాజ్యంగా మార్చేశారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? అని ప్రశ్నించారు. పోలీసులు చట్టాన్ని కాపాడాల్సింది పోయి కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. దాడులకు పాల్పడుతున్న మూకలను పోలీసులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ సన్నాసుల్లారా, మీ చిల్లర దాడులకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు అని హెచ్చరించారు. గ్రామ సభల్లో ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని తిడుతున్నారు, మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు. ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొంటామని చెప్పారు. ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా వున్నారు అని తెలంగాణ ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# శాంతి ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలి- కే.వి.ఎల్




**నల్గొండ ప్రభాకర్ సూర్య :** యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా శాంతి ఉద్యమాల్లో అందరూ భాగస్వాములు కావాలనీ. ఏఐపిఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వి.ఎల్ పిలుపునిచ్చారు. అఖిల భారత శాంతి సంఘీభావ సంస్థ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం పట్టణంలోని పి ఆర్ టి యు భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కే.వి.ఎల్. హాజరై మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధ వాతావరణం మానవాళికి తీవ్ర ముప్పుగా మారుతోందన్నారు. యుద్ధాల వల్ల సాధారణ ప్రజలే అత్యధికంగా నష్టపోతున్నారని, దేశాల మధ్య శాంతి, సహకారం అత్యవసరమని పేర్కొన్నారు. అమెరికా-- ఇజ్రాయెల్ వలసాధిపత్య ధోరణి ప్రపంచ శాంతికి ప్రమాదంగా మారిందని ఆయన అన్నారు. ఈ రెండు దేశాల దుందుడుకు విధానాలు ప్రపంచాన్ని కల్లోలంలోకి నెట్టుతున్నాయని, ఇది కేవలం సంఘర్షణ మాత్రమే కాదని, ఒక మారణహోమంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట ఇరాక్ 2003 తరువాత వెనిజులా, ప్రస్తుతం ఇరాన్‌పై అమెరికా ఆధిపత్య వైఖరితో దాడులు కొనసాగుతున్నాయని విమర్శించారు. వనరుల కోసం ప్రారంభమైన ఈ యుద్ధాలు ఇప్పుడు నూతన వలసవాద భావజాలంతో నడిచే జాత్యహంకార దాడులుగా మారాయని, వారి లక్ష్యం ఆధిపత్యం తప్ప మరొకటి కాదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న యుద్ధోన్మాదాన్ని ఖండిస్తూ, ప్రజల్లో శాంతి చైతన్యం పెంపొందించేందుకుఈనెల 7న నల్లగొండలో ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ యుద్ధాల ప్రభావంతో పెట్రోల్, గ్యాస్ మాత్రమే కాకుండా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సాధారణ ప్రజల రోజువారీ జీవితం దుర్భరంగా మారుతోందన్నారు. ఇప్పటికే ట్రంప్ విధించిన ఏకపక్ష సుంకాల ప్రభావంతో దెబ్బతిన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరో ఆర్థిక మాంద్యం ముంగిట్లో ఉందని తెలిపారు. సీనియర్ నాయకుడు మల్లేపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ, యుద్ధానికి వ్యతిరేకంగా ఈనెల 7న నల్లగొండలో నిర్వహించనున్న శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు అనంతుల శంకరయ్య, కట్ట వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, గుర్రం వెంకట్ రెడ్డి, పశాల శౌరయ్య, కోమటిరెడ్డి ప్రద్యుమ్న రెడ్డి, ముండ్ల ముత్యాలు, షరీఫుద్దీన్, పాణెం వెంకట్రావు, ఉప్పునూతల యాదగిరి, కర్నాటి వెంకటేష్, చలం పాండురంగారావు, గుండా లింగారెడ్డి, నిమ్మల భీమర్జున్ రెడ్డి, పి. బ్రహ్మాచారి, తెలగమల్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడెం-లక్ష్మణపురం రిజర్వాయర్లను వెంటనే పూర్తి చేసి కాలువల ద్వారా రైతాంగానికి నీటిని అందించాలి

### పాలడుగు నాగార్జున, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్



**మర్రిగూడ ఏప్రిల్ 04 ప్రభాత సూర్య:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ద్వారా డిండి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు, తాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న లక్ష్మణపురం, శివన్నగూడెం రిజర్వాయర్లు నత్తనడకన సాగుతున్నాయని, వాటి ద్వారా నీటి సరఫరాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున విమర్శించారు. సిపిఎం మర్రిగూడ మండల కమిటీ సమావేశం నీలకంఠం రాములు అధ్యక్షతన మర్రిగూడ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ గత పాలకులు రిజర్వాయర్లు నిర్మించినప్పటికీ, వాటికి నీరు అందించేందుకు అవసరమైన కాలువలు, నీటి కేటాయింపులు, డీపీఆర్ ఆమోదంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం, మోసం ప్రదర్శిస్తోందని విమర్శించారు. మునుగోడు ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉండి, అనేక మంది వికలాంగులుగా మారడమే కాకుండా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం సమస్య పరిష్కారంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**రైతాంగ సమస్యలపై మాట్లాడుతూ---**

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసి ప్రతి గింజను కొనుగోలు చేయాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో కనీస కూలీ రేట్లు అమలు చేయడం లేదని, మండుతున్న ఎండల్లో పని చేస్తున్న కూలీలకు గిట్టుబాటు కావడం లేదని తెలిపారు. వేసవికాలంలో అదనపు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏప్రిల్, మే నెలల్లో గ్రామ గ్రామాన ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పర్యటనలు చేపడతామని తెలిపారు. రోడ్లు మరియు ఇతర మౌలిక సదుపాయాల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. మునుగోడు ఎమ్మెల్యే ఎన్నికల హామీలకే పరిమితమై, వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజలతో కలిసి ప్రభుత్వంపై పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, దామెర లక్ష్మి, పగిళ్ల రామచంద్రం, గడగోటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల సాధనకై నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయండి

### కొండమడుగు నర్సింహ పిలుపు



**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 04(ప్రభాత సూర్య):** మూసీ విషపు నీళ్లకు బదులుగా గోదావరి జలాలు అందించాలని కోరుతూ ఈనెల 6 తేదీ సోమవారం రోజు ఉదయం 10 గంటలకు పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న జిల్లా సదస్సులో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మూసీ ప్రక్షాళన - గోదావరి జలాల పోరాట వేదిక జిల్లా కో-కన్వీనర్ కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. శనివారం పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయపల్లి గ్రామంలో ఈనెల 6, 7 తేదీలలో పోచంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంఘం భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా 6 వ తేదీన పోచంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న " మూసీ ప్రక్షాళన - గోదావరి జలాల సాధన " సదస్సును జయప్రదం చేయాలని నిర్వహిస్తున్న ఆటో ప్రచార జాతను ప్రారంభించిన అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మూసీ విషపు జలాలతో పోచంపల్లి ప్రాంతం రానున్న కాలంలో ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. పాలకులు మారిన మూసీ ప్రాంత ప్రజల బతుకులు మాత్రం మారలేదని అన్నారు. అధికారం కోసం హడావుడి చేసి మాయ మాటలు చెప్పి మూసీని ప్రక్షాళన చేస్తామని, పరిశ్రమల నుండి వెదజల్లుతున్న విషపు కాలుష్యాన్ని అరికడతామని చెప్పి ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత పట్టించుకునే నాధుడే లేడని విమర్శించారు. మూసీ విషపు జలాలతో రైతులు, వ్యవసాయ, కూలీలు, వృత్తిదారులు పడుతున్న బాధలు అంతా ఇంత కాదని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ తమ ప్రాణాలను అరిచేతుల చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కున జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మూసీ ప్రాంత ప్రజలకు విషపు నీళ్ల వల్ల చర్మవ్యాధులు, క్యాన్సర్ కారకాలు, కిడ్నీ పెయిన్స్, మోకాళ్ల నొప్పులు, జుట్టు ఊడిపోవడం లాంటి అనేక రకాల జబ్బులకు గురవుతున్నారని తెలిపారు. మూసీ విషపు నీళ్లకు బదులుగా గోదావరి జలాలు ఈ ప్రాంతానికి అందించినప్పుడే అన్ని సమస్యలు పరిష్కారం మౌతాయని అన్నారు. గోదావరి జలాల సాధన కోసం సోమవారం నిర్వహిస్తున్న సదస్సులో అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, రైతు సంఘం పట్టణ నాయకులు బుగ్గ లక్ష్మయ్య, గ్రామ రైతు సంఘం నాయకులు భాత్క బిక్షపతి, పగిళ్ల గంగారెడ్డి, చుక్క జంగయ్య, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంకార్ లేక్ సిటీ టవర్స్‌లో కలకలం... కస్టమర్ల ఆగ్రహం ఉధృతి

## రెండేళ్లు గడిచినా నిర్మాణం పూర్తి కాదు -- నాణ్యతపై అనుమానాలు, అనుమతులపై సందేహాలు






**పఠాన్ చెరువు, ఏప్రిల్ 4,ప్రభాత సూర్య :** మండలంలోని పటాన్చెరు బొంబాయి హైవే పక్కన ఉన్న ఇంకార్ లేక్ సిటీ టవర్స్ ప్రాజెక్ట్‌పై కస్టమర్లలో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్లాట్లు కొనుగోలు చేసి రెండు సంవత్సరాలు పూర్తయినా, ఇప్పటికీ నిర్మాణ పనులు సగం కూడా పూర్తికాకపోవడం ఆగ్రహానికి కారణమవుతోంది. ఎప్పటికి ప్రాజెక్ట్ పూర్తి అవుతుందో స్పష్టత లేకపోవడం వల్ల కస్టమర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తాము చెల్లించిన మొత్తానికి సరిపడ నాణ్యత అందడం లేదని, కేటాయించిన ప్లాట్లు ఇప్పటికీ తమకు అందించలేదని కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలకు ఈఎంఐలు చెల్లిస్తూ ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు.ఈ విషయంపై ప్రాజెక్ట్ యాజమాన్యాన్ని పలుమార్లు సంప్రదించినప్పటికీ స్పందన లేకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. అదనంగా, ప్రాజెక్ట్‌కు సంబంధించిన అనుమతుల విషయంలో కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండు వేర్వేరు అనుమతి నంబర్లు ఉన్నట్లు, చెరువు సమీపంలోని ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణం జరుగుతున్నట్లు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ పరిణామాల నేపథ్యంలో తమను మోసం చేస్తున్నారని భావిస్తున్న కస్టమర్లు మీడియా దృష్టికి సమస్యను తీసుకువచ్చారు. సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పేదలకుభూములు పంచింది చరిత్ర కాంగ్రెస్ పార్టీది

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 04(ప్రభాత సూర్య):** సంస్థాన్ నారాయణపురం శివారులలోని సర్వేనెంబర్ 255 లలో విస్తీర్ణం 144.12 ఎకరాలు పోలీసు బెటాలియన్ కేటాయించారని గిరిజనుల భూములపై కాంగ్రెస్ పార్టీ కత్తి పెట్టిందని వార్త పత్రికలలో రావడం విచారకరమని, గతంలో స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా గిరిజనులకు అడవి హక్కుల చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేసిన చరిత్ర మర్చి పోవద్దని. 1976వ సంవత్సరములో పేద బడుగు బలహీన వర్గాలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా 46 మందికి పేద రైతులకు పట్టాలు ఇచ్చి పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని భూములు పంచి ఆనాడు పట్టాలు ఇచ్చి పేదలను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని. పోలీస్ బెటాలియన్ తో పేదల భూములను కాపాడే బాధ్యత స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకుంటారని. న్యాయం చేస్తారని దీనిపై అపోహల కు తావు ఇవ్వరాదని స్వయంగా ఎమ్మెల్యే కలిసి మాట్లాడితే మంచిదని ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ అన్నారు.

## లక్షల రూపాయలు దోచుకుంటూ ప్రైవేటు ఉపాధ్యాయుల శ్రమ దోపిడీ చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు

### ప్రైవేట్ ఉపాధ్యాయులా ?? లేక సేల్స్ రిప్రజెంటేటివ్ లా ??

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 04)ప్రతినిధి :** ప్రైవేట్ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల పరిస్థితి వెట్టి చాకిరీ విధానాన్ని తలపిస్తుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంవత్సరం అయిపోకముందే స్కూల్లో అడ్మిషన్ల కోసం ప్రైవేట్ యాజమాన్యాలు ఉపాధ్యాయులను రంగురంగుల కరపత్రాలను చేతిలో పెట్టి ఇంటింటికి డోర్ టు డోర్ తిప్పుతూ అడ్మిషన్ల వేట కొనసాగిస్తున్నారని అన్నారు.ఒక్కో టీచర్ కు కనీసం ఇంతమంది పిల్లలను చేర్పించాల్సిందేనని టార్గెట్లు పెడుతూ మరి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు లక్షల రూపాయలు దోచుకుంటూ ప్రైవేట్ ఉపాధ్యాయుల శ్రమను దోపిడీ చేస్తూ కనీసం సరైన వేతనాలు కూడా చెల్లించడం లేదు. జీవో నెంబర్ 1 ప్రకారం సరైన జీతాలు,సరైన వసతి సౌకర్యాలు కల్పించాలన్న నిబంధనలు ఉన్న అవేమీ పట్టించుకోకుండా ప్రైవేట్ యాజమాన్యాలు తన ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నాయని అన్నారు.

## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర 7 వ మహాసభ ను జయప్రదం చేయండి ...



**ఆలేరు ఏప్రిల్ 4 ప్రభాత సూర్య..** అరుణోదయ జిల్లా అధ్యక్షులు శికిలం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి యెల గందుల సిద్దులుదోపిడీ రాజ్యంపై ఎక్కుపెట్టిన గళమై, శ్రామిక వర్గాల వెన్ను తట్టే బలమై, ఉదయించిన స్వర ప్రభాతమే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గర్జించిన బండి యాదగిరి వారసత్వాన్ని ఒడిసి పట్టుకొని, నక్సల్బరి ప్రసరించిన నవకాంతులతో శ్రీకాకుళ జమిడిక మోత పాణిగ్రాహి పాటల స్ఫూర్తితో, గోదావరి లోయ ప్రతిఘటన పోరాట ప్రేరణతో అరుణోదయ 1974లో ఆవిర్భవించిందని, 52 వసంతాల ఈ సుదీర్ఘ పయనంలో దోపిడీ,పీడన, అసమానత,అణిచివేతలకు వ్యతిరేకంగా డప్పుల దరువులు మోగిస్తూ ఉప్పెన తీరుగా ఉరికొస్తు జనపదాలతో జైత్రయాత్ర సాగిస్తుందని, సామ్రాజ్యవాద, భూస్వామ్య సంస్కృతులను ప్రతిఘటిస్తూ, నూతన సంస్కృతిని నిర్మించడం కోసం సమస్త పీడిత ప్రజలతో కలిసి, భూమి, భుక్తి, విముక్తి పోరాటంలో ఉద్యమిస్తుందని ఈ క్రమంలోనే తన తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలను అరుణోదయ సంస్కృతిక సమాఖ్య పురుడు పోసుకున్న హైదరాబాద్ నడిగడ్డపై 2026 ఏప్రిల్ 10,11 తేదీలలో నిర్వహించుకోవడం మంచి పరిణామం అని ఈ మహాసభలను కవులు, రచయితలు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అరుణోదయ జిల్లా అధ్యక్షులు శికిలం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి యెల గందుల సిద్ధులు కోరారు. శనివారం నాడు ఆలేరులో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఇక్కిరి సహదేవ్, పి.సుదర్శన్,మాలోత్ మోతీలాల్, మారుజోడు సిద్దేశ్వర్,ఆర్.ఉదయ్, మామిడాల భానుచందర్, వడ్డేపల్లి బాలరాజు, మారుజోడు కుమార్, నల్ల నర్సింగరావు,దార భాస్కర్, మేకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవ సందర్భంగా దంపతులను సత్కరించిన వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు



**ఆలేరు, ఏప్రిల్ 4 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్‌పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టిపల్లి రాములు -- లలిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు దంపతులను శాలువాతో సత్కరించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు ఇలాగే ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు కూళ్ల చంద్రశేఖర్, వట్టిపల్లి సిద్దిరాజు, పర్శ నరేష్, ఊత పవన్, పర్శ మహేష్, బర్మ శేఖర్, గజరాజు ప్రకాష్, సంగి విక్రమ్, కోరుటూరి ఉదయ్, పల్లె నితీన్ తదితరులు పాల్గొన్నారు.

## వి వెంకటయపాలెం లో చంద్ర దేవన్ హాస్పిటల్ ప్రారంభించిన దయాకర్ రెడ్డి

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి వెంకటయపాలెం గ్రామంలో నూతన కలెక్టరేట్ సమీపంలో డాక్టర్ బి లాలు బాబు (ఎండి జనరల్ ఫిజీషియన్ ) ఆధ్వర్యంలో చంద్ర దేవన్ జనరల్ హాస్పిటల్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ సొంత గ్రామంలో హాస్పటల్ ప్రారంభించటం శుభపరిణామం అని నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు బోడ బెజు బానోత్ బచ్చారావ్ నాయుడు శ్రీను భూక్యా గోపి కూతుంబాక నరేష్ దానయ్య మాలోత్ రమేష్ బానోత్ కిమా డాక్టర్ లాలు బాబు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.





## హోప్ ఫౌండేషన్ సేవలు భేష్...

**చందా నగర్ ప్రభాత సూర్య :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభిమానులు అభినందనలు తిలిపారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 178వ వారం అన్న ప్రసాదం హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ప్రజలకు వడ్డించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చూసుకుంటున్నారని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ డిప్యూటీ కమిషనర్ కి వీధిదీపాల కోసం బీజేపీ నేతల వినతి పత్రం..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ సర్కిల్ కార్యాలయం లో హెచ్ఎంటి నుండి జెపి నగర్ వరకు మెయిన్ రోడ్‌లో వీధి దీపాలు ఏర్పాటు చేయవలసిందిగా మియాపూర్ సర్కిల్ పరిధిలోని హెచ్ఎంటి నుండి జెపి నగర్ వరకు ఉన్న ప్రధాన రహదారిలో వీధి దీపాలు తగిన విధంగా లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణించే పాదచారులు , వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చీకటి కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు భద్రతా సమస్యలు కూడా తలెత్తుతున్నాయి.అందువల్ల, పై పేర్కొన్న రహదారిలో అవసరమైన ప్రదేశాల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయించి, పనిచేయని దీపాలను తక్షణమే మరమ్మతులు చేయించవలసిందిగా మనవి చేస్తూ వినతి పత్రం సమర్పించారు అలాగే పెద్దవి (హైమాస్ట్) వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయించవలసిందిగా కోరారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీఉమ్మడి మియాపూర్ డివిజన్ తరఫున ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు, సీనియర్ బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్,సీనియర్ బిజెపి నాయకులు జాజార శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## రన్ ఫర్ జీసస్ సమైక్యతకు నిదర్శనం-బిషప్ కర్ణం ధమన్ కుమార్




**నల్గొండ ప్రభాత సూర్య:** రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఐక్యతకు నాంది పలుకుతుందని ఆర్ సి ఎం చర్చ్ నల్గొండ డయాసిస్ బిషప్ కర్ణం ధమన్ కుమార్ అన్నారు. రన్ ఫర్ జీసస్ అనేది ప్రజల సమైక్యతకు నిదర్శనమని అన్నారు.శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్గొండ డయాసిస్ బిషప్ కర్ణం ధమన్ కుమార్ మాట్లాడుతూ ఐక్యత లేకపోతే ఏది సాధించలేమని, ప్రజలందరూ ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలుగుతామని అన్నారు. ప్రజల్ని రక్షించడానికి, ప్రజలపై మానవత్వాన్ని చూపించడానికి దేవుడు ప్రజల కోసం పరిగెత్తాడని,అదే మానవత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రజలంతా ఐకమత్యంగా ముందుకు సాగాలని, దేవుడు ప్రవచించే మార్గం ఇదేనని అన్నారు. కులాలు, మతాలతో సంబంధం లేకుండా మానవత్వమే ధ్యేయంగా అందరూ ముందుకు సాగాలని, మానవసేవే మాధవసేవ అని అన్నారు. ప్రజలందరూ ఐకమత్యంగా ఉంటూ మానవత్వంతో, వ్యవహరిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ ఆమెర్,నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ క్రిస్టోఫర్, బాలస్వామి, జయజీవన్ ప్రకాష్, జేమ్స్, పసల శౌరయ్య, రేఖల భద్రాద్రి,జేపీ ప్రభు చరణ్, ఎస్పీ జయప్రకాష్, పాస్టర్ లవన్ కుమార్, ఎబినేజర్, ఐజాక్ రామ్, జాన్ బాబు, దేవదాస్, సాలమన్, ప్రసాద్ కుమార్, కన్నా డేవిడ్, మోజస్, జాకబ్, లక్ష్మయ్య, ఎలీషా, ప్రవీణ్ కుమార్, అమృత రావు, సాలమన్ రాజు, ప్రదీప్, సామ్యేల్,అబ్రహం,ఆశయ్య, సమర్పన్ కుమార్,సుందర్, నతానియల్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మణ్ కుటుంబానికి బియ్యం అందజేసిన కౌన్సిలర్ జూకంటి సంపత్

**ఆలేరు, ఏప్రిల్ 4 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన యెలుగల లక్ష్మణ్ అకాల మరణంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న 11వ వార్డ్ కౌన్సిలర్ జూకంటి సంపత్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తనవంతు ఆర్థిక సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన, యెలుగల లక్ష్మణ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, కొన్నే మల్లేష్, మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, కమటం రాజు, యెలుగల నారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమేష్, యెలుగల చందు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట సర్కిల్‌లో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ

### పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 04 (ప్రభాత సూర్య):** కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ శనివారం ఉదయం నిజాంపేట సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక పారిశుధ్య తనిఖీలు నిర్వహించారు. ప్రగతి నగర్‌లోని ఎన్టీఆర్ పార్క్, సింహపురి కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజల ఆరోగ్య దృష్ట్యా పారిశుధ్య నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించకూడదని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ పార్క్ వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కాలనీల నుంచి సేకరించే చెత్త తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకుండా చూడాలని పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ సాబెర్ అలీతో కలిసి ఫీల్డ్ ఆపరేషన్లను సమీక్షించారు. డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సింహపురి కాలనీ వంటి నివాస ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు. ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను సన్మానించిన అవోపా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 04 (ప్రభాత సూర్య) :** ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా గెలుపొందిన అమరవాది లక్ష్మీనారాయణను శనివారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్, ఇతర కమిటీ సభ్యులు, నేతలతో కలిసి శాలువతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన గెలుపు కోసం పని చేసిన అవోపా రాష్ట్ర అధ్యక్షుడు, ఇతర సభ్యులు, ఇకముందు తాను చేయబోయే ఆర్యవైశ్యుల అభివృద్ధి లోను సహకరించాలన్నారు. అనంతరం అవోపా శంకర్ మాట్లాడుతూ తెలంగాణ లో అవోపా ఆర్యవైశ్య మహాసభ అనుభంద సంస్థలా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్, జోనల్ చైర్మన్ అగీర్ అశోక్ కుమార్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుదు మనోహర్రావు, ప్రధాన కార్యదర్శి దుబ్బ అనిల్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ శివకుమార్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ నాగేంద్రయ్య, రంగారెడ్డి జిల్లా అర్బన్ టు అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, ఫైనాన్స్ సెక్రటరీ ఇడుకుల లింగయ్య, ఆర్కే పురం అధ్యక్షుడు గట్టు హరీష్, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, శంకర్, పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షుడు దారం వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.







## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

**ఆలేరు, ఏప్రిల్ 4 (ప్రభాత సూర్య):** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యచరణలో భాగంగా ఎనిమిదో వార్డ్ పోచమ్మగుడి ఆవరణలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ ప్రారంభించారు. కౌన్సిలర్ బోట్ల సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో శారజిపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యాధికారిణి డాక్టర్ హైమావతి, డాక్టర్ సాయి తేజ (ఎంఎల్‌హెచ్‌పి), డాక్టర్ సరిత తమ వైద్య బృందంతో కలిసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. శిబిరంలో భాగంగా స్థానికులకు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలు ఈ వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఇటువంటి శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జెట్ట నిరజ సిద్ధులు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపిన కాలనీవాసులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు





**కూకట్ పల్లి, ఏప్రిల్ 03 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ ఆరికేపూడి గాంధీ నీ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కలిశారు. పురేందర్ రెడ్డిని ఆయన శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్, సంజీవరెడ్డి, ఆర్ కార్తీక్ రావు, మల్లయ్య, కాశీనాథ్, యాదవ్, ఈ రాజేందర్ పటేల్ కు అభినందనలు తెలిపారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పురందరెడ్డి మిత్రబృందము సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిత్రులు, స్నేహితులు, కమిటీ సభ్యులు సమక్షంలో పురేందర్ రెడ్డి కి గండ పెండారం చేతికి కడియం బహూకరించారు. రామకృష్ణ కాలనీకి ఆయన చేస్తున్న సేవలను, కాలనీ సమస్యలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆ సమస్యల పరిష్కారానికి అన్ని విధాల సహకరిస్తున్నాడని మా మిత్రుడు జనంపల్లి పురేందర్ రెడ్డి కి మేము అందరమూ కలిసి గండపెండారం కంకణం బహుకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్, సూర్యనారాయణ, మూర్తి, నాగేందర్ రెడ్డి, సీకే రెడ్డి, అరవింద్ కుమార్, గ్రానైట్ సూర్యనారాయణ, టైగర్ పురుషోత్తం, కిషోర్, సునీల్, లక్ష్మీనారాయణ, కె.వి. రావు, సతీష్, నాని, రిత్విక్, రోహిత్, జగదీష్ కుమార్, రవీందర్ నాయక్ అనసూయమ్మ వేద పండితులు కిరణ్ పంతులు, పత్రిక సోదరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నా మిత్రులకు ముఖ్యంగా నాకు గండ పెండారం బొకరించడం ఎంతో సంతోషంగా గౌరవంగా ఉంది అని మా మిత్రులకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తూ, మరికొందరు ఫోన్లో ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## అనుమతి లేకుండా అక్రమంగా నడుస్తున్న రెసొనెన్స్ జూనియర్ కాలేజీ

### ఇద్దరికి ఫుడ్ పాయిజనింగ్... నిరాహార దీక్ష చేపట్టిన విద్యార్థులు

### కాలేజీపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎన్ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్‌లో ఉన్న రెసొనెన్స్ జూనియర్ కాలేజీలో శుక్రవారం రాత్రి జరిగిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కాలేజీలో వసతి పొందుతున్న విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై విద్యార్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ దీక్ష చేపట్టారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఈ కాలేజీ అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు సమాచారం. కాలేజీ నిర్వహణలో సరైన అనుమతులు లేకపోవడం మాత్రమే కాకుండా, ఆహార సదుపాయాలు కూడా అత్యంత నాసిరకంగా ఉన్నాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, విద్యార్థులకు హాల్ టికెట్లు ఇతర ప్రాంతాల నుంచి జారీ చేయడం, పరీక్షలు వేరే కాలేజీ ప్రాంగణంలో రాయించడం వంటి అనేక అనైతిక చర్యలు జరుగుతున్నాయని వెల్లడైంది. ఈ అంశాలపై విద్యార్థులు నిరసనలు తెలియజేస్తున్నారు.



ఈ నేపథ్యంలో శనివారం ఎన్ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు కాలేజీకి వెళ్లి విద్యార్థుల సమస్యలను పరిశీలించారు. ఫుడ్ పాయిజనింగ్ గురైన విద్యార్థుల పరిస్థితిని తెలుసుకుని, వారికి అవసరమైన సహాయం అందించాలని అధికారులను కోరారు. అధికారులు వెంటనే స్పందించి, ఈ కాలేజీపై సమగ్ర విచారణ జరిపి, అనుమతులు లేకుండా నడుస్తున్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు హాని కలిగించే విధంగా వ్యవహరించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## నేరాల నియంత్రణ. ప్రజల్లో భద్రత భావాన్ని పెంచడమే లక్ష్యం

**కడప:** నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోదించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులుకొనసాగుతున్నాయి. లాక్డ్ హౌస్ ( తాళాలు వేసిన ఇళ్లు ) వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచారు. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తత తో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించిరవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలుజరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు. లాడ్జి రూమ్స్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలో ఉంటున్న వారి అధార్ కార్డు పరిశీలించి వారువివరాలు సేకరించారు. లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.?? నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద/కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాతనేరస్తులు, అనుమానితులు, చెడునడత కలిగిన వారి పై నిఘాను పెడుతున్నారు. మొబైల్ చెక్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. దొంగతనాలు, చట్టవ్యతిరేక /అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘాఉంచుతూ కట్టడి చేస్తున్నారు. దేవాలయాలు, ఎటిఎం కేంద్రాలు, ఇతర ముఖ్య వ్యాపార సముదాయాలు వద్ద అప్రమత్తంగా తిరుగుతూ అనుమానాస్పద వ్యక్తులను విచారించి తనిఖీ చేస్తున్నారు. రాత్రి పూటదొంగతనాలు, అల్లర్లు/గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై.... మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. తెల్లవారు జామున వెహికిల్‌డ్రైవర్లకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారు



## కళాకారుడు,జహంగీర్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

**తుర్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గాయకుడు ఎండీ జహంగీర్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు .ఆయన కుటుంబం ప్రస్తుత ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జహంగీర్ కుమారుడికి తెలంగాణ సాహితి అకాడమీలో ఉద్యోగం కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో మరణించిన తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను కూడా ప్రభుత్వం గుర్తించి వారికి తగిన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు యాట పెంటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, గొర్ల రామచంద్రం, మోత్కుపల్లి బిక్షపతి గుండెబోయిన మల్లేశం పాల్గొన్నారు

## కెసిఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి.

**తీవ్రంగా ఖండించిన పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి.**



**పటాన్చెరు, ఏప్రిల్ 4,ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గం లోని ప్రతిపక్ష నేత, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యానికి నిదర్శనమని అన్నారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్ కి కొద్ది దూరంలోనే ఈ దాడి జరగడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూపిస్తోందని తెలిపారు. పట్టపగలు అక్రమంగా క్యాంపు కార్యాలయంలోకి చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేయడం, కార్యాలయ సిబ్బందిని బెదిరించడం, దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతో ఇలాంటి ఘటనలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వెంటనే ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధ్యులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చట్టం, శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇలాంటి దాడులను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని ఆదర్శ్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణ కేంద్రంలో కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో నా యొక్క డివిజన్ ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు

## ఆల్ఫా పబ్లిక్ స్కూలులో 37వ వార్షికోత్సవం - బాధిని నరసింహ

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో శనివారం ఆల్ఫా పబ్లిక్ స్కూల్లో 37 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థి సాంస్కృతిక కార్యక్రమంలో ఉత్సాహంతో పాల్గొని తమ తమ నాట్య ప్రదర్శించారు. పాఠశాల వ్యవహార కర్త డాక్టర్ బాధిని నరసింహ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని, తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, శౌరి, హుస్సేన్, రాధిక,దేవిక, అంజుమ్, లలిత, తదితరులు పాల్గొన్నారు




# యుద్ధం వద్దు శాంతి ముద్దు

**అంటూ ప్రజాసంఘాలు, పార్టీల శాంతి ర్యాలీ ..లిసైన్స్ శాంతి కోసం యుద్ధాలకు కాదు... ఎమ్మెల్యే బిఎల్ఆర్ లిమోడీకి మానవత్వముంటే యుద్ధం ఆపాలని పార్లమెంట్ ద్వారా కోరాలి.... మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**




**మిర్యాలగూడ , ఏప్రిల్ 4:-( ప్రభాత సూర్య) :**సైన్స్ అభివృద్ధి కోసమే గాని వినాశనానికి కాదని, ప్రపంచ శాంతి కోసం ప్రధాని మోడీవిధానముండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ కోరారు. అమెరికా-ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ ప్రజాసంఘాలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీలతో మిర్యాలగూడలో శాంతి ర్యాలీ ఎన్ఎస్పి క్యాంపు తెలంగాణ అమరవీరుల స్థూపం నుండి రాజీవ్ చౌక్ వరకు అక్కడ నుండి స్థూపం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలపై పెత్తనం కోసం ఖనిజ సంపద, పెట్రో ఉత్పత్తుల దోపిడీ చేయడం ప్రపంచ రౌడీ అమెరికా లక్ష్యమని ఆరోపించారు. వెనిజుల అధ్యక్షుడు మారడోనా నిర్బంధం, ఇరాక్ దురాక్రమణ, క్యూబలో పెత్తనం, లిబియాలో ఇలా ఎన్నో దేశాల్లో అమెరికా దోపిడీ పెత్తనం చేలాయించిందన్నారు. తన గుప్పెట్లో ఇరాన్ పెట్టుకుని సంపద దోచుకోవడానికే యుద్ధం చేస్తున్నాడన్నారు. దీని ప్రభావం ప్రపంచ దేశాలపై భారత దేశం పై కూడ పడుతుందని, అందుకే ప్రతిఘటించాలని ఆయన కోరారు. ఆ మూడు దేశాలే కాక యావత్ ప్రపంచం ఆర్థిక, ఇందన సంక్షోభం ఎదుర్కొంటున్నదన్నారు. దీన్ని నివారించేందుకు గొంతు విప్పాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల కన్వీనర్ బీసం రామయ్య, నారాయణరెడ్డి, హరి, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు అంబటి నాగయ్య, సామాజిక సేవకులు డాక్టర్ మువ్వా రామారావు, డాక్టర్ జె.రాజు, కిరణ్మయి, ఉదయ, మౌజాం హుస్సేన్, సిపిఎం నాయకులు వి.వెంకటేశ్వర్లు, గౌతంరెడ్డి, మంగారెడ్డి, అరుణ, ఎం.రవినాయక్, ఎంసిపిఐయు నాయకులు వస్కుల మట్టయ్య, కాశి, సీపీఐ నాయకులు డి. లింగానాయక్, యుటీఎఫ్ శ్రీనివాసచారి, సత్యనారాయణరావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, సైదులు, బిఆర్ఎస్ నాయకులు ఫహిముద్దీన్, ఎండి.గయాస్, కాంగ్రెస్ నాయకులు సలీం, జమాతే అవామ్ అధ్యక్షుడు ఎం.ఎ.సమిఖాద్రి, ఉద్యమ నేత కస్తూరి ప్రభాకర్, ఎఐ ఎంఐఎం నాయకులు సయ్యద్ ఫారుఖ్, జెవివి జిల్లా నాయకులు కందుకూరు సుదర్శన్, బంజారా ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఎం.దశరథనాయక్, బిసి నాయకులు చేగొండి మురళీయాదవ్, ఎమ్మార్పిఎస్ ద్రైద సత్యం, మొండికత్తి లింగయ్య, ముఫ్తి రియాజ్, ముఫ్తి ఇమ్రాన్, మౌలానా ఇద్రిస్, ఎండి ఖుర్బాన్ అలీ, కౌన్సిలర్ ఎండి.ఫారుక్, హాఫిజుద్దీన్, వసిం, ఎం.ఎ.ఖాదర్, సీనియర్ జర్నలిస్ట్ ఖాజాహామీదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి: ఎమ్మెల్యే జిఎంఆర్

**30 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**





**పటాన్చెరు, ఏప్రిల్ 4,ప్రభాత సూర్య :** మండలం లోని పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 75 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 30 లక్షల 67 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, పృథ్వీరాజ్, శంకర్ రెడ్డి, శివరాజ్, రాజు, శంకర్, ప్రమోద్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా పున్నం యాదగిరి జన్మదిన వేడుకలు


**సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 04(ప్రభాత సూర్య ):** నారాయణపురం గ్రామపంచాయతీ కరోబార్ పున్నమ్ యాదగిరి ఢ పోలోజు వెంకటాచారి ల జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వనస్థలిపురం పిస్తా హౌస్ హోటల్లో పున్నం యాదగిరి, వెంకటాచారి లా మిత్రుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా తెలిపారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి ఘనంగా సత్కరించారు. యాదగిరి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బద్దుల మల్లేష్ యాదవ్, వందనము నగేష్, సుర్కంటి రాజు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉబ్బు యాదగిరి, మహేష్, ఊదరి శంకర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో గొంతు లేస్తోంది...

హైదరాబాద్, ఏప్రిల్: కాంగ్రెస్ పార్టీ అంటే సాధారణంగా ఒక అభిప్రాయం అందరికీ ఉంది. అదే అపరిమితమైన స్వేచ్ఛ ఆ పార్టీలో ఉంటుంది. ఎవరైనా తమ సొంత అభిప్రాయాలను ఏ వేదిక మీద అయినా హాయిగా చెప్పవచ్చు. అది కాంగ్రెస్‌పార్టీలో ప్లస్ అదే మైనస్ కూడా. అంతర్గత ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్ ని మించిన పార్టీ వేరొకటి లేదు. అయితే అసంతృప్తులు అయినా అయినా పార్టీ వేదికల మీద నాలుగు గోడల మధ్యన చెబితేనే బాగుంటుంది. కానీబాహాటం అయితే పార్టీ ప్రభుత్వం రెండూ ఇబ్బందుల్లో పడతాయని అంటున్నారు. ఈసారి బడ్జెట్ సెషన్ లో కాంగ్రెస్ కి కొంత ఇరకాటం ఏర్పడే విధంగా సన్నివేశాలు కనిపించాయి. అసెంబ్లీలో నల్గొండ జిల్లా మునుగోడుఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే ఏకంగా ప్రభుత్వం మీద విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లాతో పాటు సీఎం సొంత నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని అదే ఇతరప్రాంతాలలో కాంట్రాక్టర్లకు పెండింగులో పెడుతున్నారని వాపోయారు. అంతే కాదు ఎమ్మెల్యేలు గెలవకపోతే సీఎం కానీ మంత్రులు కానీ ఎక్కడ అని లాజిక్ పాయింట్ లేవదీశారు. అంతటితో ఊరుకోలేదు, తననియోజకవర్గాలలో అభివృద్ధి పనులు సాగడం లేదని అచ్చం విపక్షం గొంతుకతో విమర్శలు చేశారు. ఎమ్మెల్యేలకు నియోజకవర్గం నిధులు ఇవ్వకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఒక విధంగా కోమటిరెడ్డి మాటలుకాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూర్తిగా డిఫెన్స్ లో పడేశాయని అంటున్నారు ఇక శాసనమండలిలో చూస్తే ఎమ్మెల్సీ విజయశాంతి కాంగ్రెస్ ప్రభుత్వం మీద తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉద్యమ కారులకు ప్రభుత్వం చేసినన్యాయం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. వారికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చామని రెండేళ్ళు అవుతున్నా ఇంకా వాటిని నెరవేర్చలేదని ఆమె విమర్శించారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాల్లో ఒకరికిప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారని అలాగే ఉద్యమ కారులకు నెలకు పాతిక వేల రూపాయల గౌరవ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. ఉద్యమకారులు లేకపోతే సీఎం అయినా మంత్రులు అయినాఉండేవారా అని ఆమె నిలదీసినంత పని చేశారు. ఈ విధంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇద్దరూ తమ సొంత ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితిలో ప్రభుత్వం పడింది అనిఅంటున్నారు. జీవన్ రెడ్డితో మొదలు : ఇక సీనియర్ మోస్ట్ కాంగ్రెస్ లీడర్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ మీద తీవ్ర విమర్శలు చేసి పార్టీ వదిలి వెళ్లారు. పార్టీలో ఉంటూ ఈ ఇద్దరూ ఒకింత అసంతృప్తితోనే ప్రభుత్వంమీద విమర్శలు చేశారు అని అంటున్నారు. ఇంకా చాలా మంది తమలోపల అసంతృప్తిని దాచుకున్నారు అని అంటున్నారు. ఇప్పటిదాకా ఒక ఎత్తు ఇక మీదట మరో ఎత్తు అన్నట్లుగానే ఈ పరిస్థితి కాంగ్రెస్ లో ఉందనిఅంటున్నారు. అయితే ఈ అసంతృప్తిని తగ్గించే ప్రయత్నం చేయాలి. అలాగే బహిరంగ విమర్శలు చేయకుండా చూసుకోవాలి. ఇప్పటి నుంచే డ్యామేజ్ కంట్రోల్ చేసుకోకపోతే విపక్షాలకు ఇది ఆయుధంగా మారుతుందని గతానుభవాలను చూసిన వారు కాంగ్రెస్ లో పెద్దలుగా ఉన్న వారు హితైషులు చెబుతున్నారు

# సినీ ఇండస్ట్రీని షేక్ చేస్తున్న బెస్ట్ ఫ్రెండ్స్

ఇప్పటి హీరోలు క్యారెక్టర్ కోసం ఎంత కష్టపడ్డానికైనా సిద్దంగా ఉంటారు. తమ మేకోవర్ కోసం ఎంత దూరమైనా వెళ్తారు. రీసెంట్‌గా వచ్చిన ఇద్దరు హీరోల లుక్స్ చూస్తే ఈ విషయాన్ని మరోసారి రుజువు చేస్తుంది. ఆ ఇద్దరు హీరోల్లో ఒకరు మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, మరొకరు అతడి బెస్ట్ ఫ్రెండ్ శర్వానంద్. వీరిద్దరూ తమ మేకోవర్స్‌తో టోటల్ ఇండస్ట్రీని ఆకర్షిస్తున్నారు. ముందుగా రామ్ చరణ్ విషయానికొస్తే, తాజాగా తన పుట్టినరోజు నాడు రిలీజైన 'పెద్ది' సినిమా రెండో గ్లింప్స్ లో అందర్నీ ఆకట్టుకున్న అంశం చరణ్ బాడీ. ఆ పహిల్వాన్ లుక్ కోసం చరణ్ ఎంత కష్టపడ్డాడో ఆ లుక్ చూస్తుంటే ఇట్టే అర్థమైపోతుంది. చరణ్ ఈ లుక్ కోసం కొన్ని నెలల పాటు మాంసాహారం మానేశాడని సమాచారం. ఓవైపు అయ్యప్ప దీక్షలో ఉంటూనే, మరోవైపు పహిల్వాన్ లుక్ కోసం కసరత్తులు చేశాడు. పహిల్వాన్ లుక్ కోసం నిజమైన పహిల్వాన్‌లు చేసే కసరత్తులనే చరణ్ చేశాడు. అలా దాదాపు 8 నెలల పాటు ఎంతో కష్టపడి మరీ ఈ కండలు తిరిగే దేహాన్ని చరణ్ సొంతం చేసుకున్నాడు. అయితే శర్వానంద్ బైకర్ రోల్ కోసం మరింత స్ఫూర్తిదాయకమైన ప్రయాణం చేశాడు. ఆ రోల్ కోసం ఇతడు పడిన కష్టం అంతా ఇంతా కాదనే చెప్పాలి. బైకర్ చిత్ర దర్శకుడు శర్వాను 6-8 కిలోలు తగ్గితే చాలన్నాడట. కానీ శర్వానంద్ మాత్రం అంతకుమించి కష్టపడ్డాడు. అక్షరాలా రోజుకు 32 కిలోమీటర్లు పరుగెత్తేవాడని సమాచారం. 42 సంవత్సరాల శర్వానంద్ 18 ఏళ్ల బైక్ రేసర్‌గా కనిపించేందుకు తన శరీరంలోని ప్రతి అణువునూ కరిగించేలా కసరత్తు చేశాడట. ప్రస్తుతం తన ఒంట్లో ఏమాత్రం కొవ్వు లేనంత బక్కపల్చగా తయారయ్యాడు. ఇలా టీనేజర్ గా కనిపించడం కోసం శర్వానంద్ ఏకంగా రెండేళ్లు కష్టపడ్డాడు. ఇక బైకర్ ట్రయిలర్ ఎంత క్లిక్ అయిందో, అందులో శర్వా లుక్ అంతకంటే ఎక్కువగా అందరి ప్రశంసలు పొందింది.





# ముగ్గురు బ్యూటీస్ నాగ్ కోసం..

తెలుగు సీనియర్ హీరోల్లో నాగార్జున సరైన సక్సెస్ చూసి చాలాకాలమైంది. గతేడాది కుబేర్, కూలీ సినిమాల్లో కాస్త డిఫరెంట్ పాత్రలు చేసి ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం హీరోగా 100వ మూవీ చేస్తూ బిజీగా ఉన్నాడు. ఈ మూవీ గురించి సోషల్ మీడియాలో తప్పితే అధికారికంగా ఎలాంటి అప్‌డేట్స్ రావడం లేదు. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ల గురించి డిస్కషన్ నడుస్తోంది. ఏకంగా ముగ్గురు బ్యూటీస్ నాగ్ సరసన నటించబోతున్నారట. గతంలో నిన్నే పెళ్లాడతా లాంటి సినిమాలో కెమిస్ట్రీతో అదరగొట్టిన నాగ్-టబు.. ఈ సినిమా కోసం మళ్లీ కలుస్తున్నారట. చాన్నాళ్ల క్రితమే ఈ రూమర్ బయటకొచ్చింది. కానీ నిజమా కాదా అనేది మాత్రం క్లారిటీ రాలేదు. తాజాగా 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేమ్ ఐశ్వర్య రాజేశ్ కూడా మరో కథానాయికగా ఎంపికైందని అంటున్నారు. వీళ్లిద్దరితో పాటు సుస్మితా భట్ అనే తమిళ బ్యూటీ కూడా ఇందులో ఉందని టాక్ వినిపిస్తోంది. తమిళ దర్శకుడు ఆర్.కార్తిక్ తీస్తున్న ఈ సినిమా లాటరీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లా తీస్తున్నారని తెలుస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతి టార్గెట్‌గా థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ అనుకుంటున్నారట. ఈ ?స్టోరీని గట్టిగా నమ్మిన నాగ్.. తనే స్వయంగా నిర్మిస్తున్నారు కూడా. ఏదేమైనా నాగ్ సరసన ముగ్గురు హీరోయిన్లు అనే రూమర్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఆసక్తికర టాపిక్ అయిపోయింది.ఖ



# ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదు నిర్మొహమాటంగా చెప్పి సాయిపల్లవి

దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ కూడా వచ్చింది. ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. 'ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది. ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు.

# అసలే ఫ్లాపులు.. ఇప్పుడు వివాదంలో ఇరుక్కుని



ఒకప్పుడు స్టార్ డైరెక్టర్‌గా వెలుగువెలిగిన ఏఆర్ మురుగదాస్.. ఇప్పుడు కెరీర్ పరంగా పూర్తిగా డౌన్ అయిపోయాడు. చేసిన సినిమాలు చేసినట్లు అట్టర్ ఫ్లాప్ అయ్యేసరికి ఒక్కరూ కూడా ఇతడిని పట్టించుకోవట్లేదు. ఇప్పుడు ఇది చాలదన్నట్లు ఓ వివాదంలో ఇరుక్కున్నాడు. టాలీవుడ్ నిర్మాత.. తాజాగా ఫిర్యాదు చేయడంతో ఇది కాస్త వెలుగులోకి వచ్చింది. ఇంతకీ అసలు ఏమైంది?గతేడాది మురుగదాస్ నుంచి రెండు మూవీస్ వచ్చాయి. వాటిలో సల్మాన్ ఖాన్‌తో చేసిన 'సికందర్' ఒకటి కాగా శివకార్తికేయన్‌తో చేసిన 'మదరాశి' ఒకటి. ఇవి రెండు దారుణంగా ఫ్లాప్ అయ్యాయి. 'మదరాశి' చిత్ర నిర్మాత ఎన్వీ ప్రసాద్ ఇప్పుడు తమిళ దర్శకులు, నిర్మాతల కౌన్సిల్‌లో ఏఆర్ మురుగదాస్‌పై ఫిర్యాదు చేశారు. తొలుత రూ.115 కోట్ల బడ్జెట్ అని చెప్పి షూటింగ్ పూర్తయ్యేసరికి రూ.170 కోట్ల మేర ఖర్చు చేశాడని తన కంప్లైంట్‌లో పేర్కొన్నారు. అయితే బడ్జెట్ పెరగడానికి మురుగదాస్‌కి సరైన ప్లానింగ్ లేకపోవడం, దీనితో పాటు 'సికందర్' సమాంతరంగా చేయడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. తమకు జరిగిన నష్టానికిగానూ రూ.10 కోట్ల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై ఇరువర్గాల మధ్య చర్చ జరగ్గా.. అంతిమంగా కౌన్సిల్ ఓ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం.. ఏఆర్ మురుగదాస్, తన రమణ 2(ఠాగుర్ సీక్వెల్) స్టోరీని సదరు నిర్మాణ సంస్థకు ఉచితంగా ఇచ్చేందుకు అంగీకారం తెలిపాడట. అలా ఈ వివాదానికి ఓ పరిష్కారం దొరికిందని కోలీవుడ్‌లో మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతానికైతే మురుగదాస్ చేతిలో కొత్త ప్రాజెక్ట్ ఏం లేదు. ఈ వివాదం జరిగిన తర్వాత వస్తుందా అనే నమ్మకం కూడా కలగట్లేదు!

# సింగర్ నుంచి ఐటమ్ డ్యాన్సర్‌గా..



పాటలు పాడే సింగర్స్ మహా అయితే మ్యూజిక్ డైరెక్టర్స్ అవుతారు. కొన్నిసార్లు మాత్రం ఊహించని సర్‌ప్రైజ్ ఇస్తుంటారు. లేటెస్ట్‌గా ఓ తెలుగు గాయని.. ఐటమ్ సాంగ్‌లో గ్లామరస్ డ్యాన్స్ చేసి అదరగొట్టింది. ఆమెనే జోనితా గాంధీ. తెలుగు ప్రేక్షకుల్లో కొందరికి ఈమె గురించి తెలుసు. అయితే ఈమె నుంచి అదిరిపోయే డ్యాన్స్ చూసి మాత్రం ఆశ్చర్యపోయారు. ఇంతకీ ఈమె ఎవరు? డీటైల్స్ ఏంటి?జోనితా గాంధీ ఢిల్లీలో పుట్టింది. ఈమెకు 9 నెలల వయసున్నప్పుడే కుటుంబమంతా కెనడా వెళ్లిపోయింది. తర్వాత అక్కడే సెటిలైపోయారు. దీంతో చదువంతా అక్కడే పూర్తి చేసింది. ఏడేళ్లు ఉన్నప్పుడే పాటలు పాడటం లాంటివి చేసింది. తర్వాత కొన్నేళ్లకు తన పాడిన పాటల్ని యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసేది. వాటికి మంచి రెస్పాన్స్ వస్తుండేసరికి పాడటాన్ని కెరీర్‌గా ఎంచుకోవాలని నిర్ణయించుకుంది. కొన్నాళ్లకు భారత్‌కి తిరిగొచ్చింది. జోనితాలోని ప్రతిభని గుర్తించిన బాలీవుడ్ సంగీత ద్వయం విశాల్-శేఖర్.. షారూఖ్ ఖాన్ 'చెన్నై ఎక్స్‌ప్రెస్' టైటిల్ సాంగ్ పాడే అవకాశం కల్పించారు. తొలి పాటే ఎస్పీ బాలసుబ్రమణ్యం లాంటి ప్రసిద్ధ గాయకుడితో కలిసి పాడేసరికి జోనితాకు ఫేమ్ వచ్చింది. తర్వాత ఏఆర్ రెహమాన్, ప్రీతమ్, అమిత్ త్రివేది తదితర సంగీత దర్శకులు కంపోజ్ చేసిన సాంగ్స్ పాడింది. అనిరుధ్‌తో కలిసి ఈమె పాడిన కావాలయ్యా, అరబిక్ కుతు లాంటి పాటలు సెన్సేషన్ సృష్టించాయి. 'కిక్ 2' మూవీలోని నువ్వే నువ్వే ప్రాణం పాటతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. లవ్ స్టోరి, సర్కారు వారి పాట తదితర చిత్రాల్లో సాంగ్స్ పాడింది. ఓవరాల్‌గా చూస్తే తెలుగు, తమిళ, కన్నడ, బెంగాలీ, గుజరాతీ, మరాఠీ, పంజాబీ, ఉర్దూ, ఇంగ్లీష్‌లో పాటలు పాడి మెప్పించింది. ఇన్ స్టాలో 28 లక్షల ఫాలోవర్స్ ఉన్న ఈమె.. లైవ్ కన్సర్ట్స్‌తోనూ సంగీత ప్రియుల్ని ఎంటర్‌టైన్ చేస్తూనే ఉంది. ఇన్నాళ్లు సింగర్‌గా అందరికీ తెలిసిన జోనితా గాంధీ.. అడివి శేష్ 'డకాయిట్' కోసం తొలిసారి ఐటమ్ సాంగ్‌లో డ్యాన్స్ చేసింది. అందచందాలతో ఆశ్చర్యపరిచింది. చూస్తుంటే సింగర్‌గా ఏమో గానీ డ్యాన్సర్‌గా మాత్రం మరింత బిజీ అవుతుందేమో అనిపిస్తుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.